TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

సంపుటి : 01 సంచిక : 229 | శుక్రవారం 25-04-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

- సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,ఏప్రిల్24**

తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె

- ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ - వరంగల్ పర్యటనలో కవిత విమర్శలు



2 లో

**వరంగల్,ఏప్రిల్24 :**

వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు చేసారు. వరంగల్ జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు.

# పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,ఏప్రిల్24**

ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.



## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

- గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం
- ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



2 లో

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం.

## హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్: భట్టి విక్రమార్క



**హైదరాబాద్:**

భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. రేపటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. 'ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని మంత్రి తెలిపారు.

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం



2 లో

- వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక

**పట్నా,ఏప్రిల్24 :**

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది.

## బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం



2 లో

- భూభారతితో పారదర్శక విధానం
- దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
- అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

**సిద్దిపేట,ఏప్రిల్24 :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం.

# సంపాదకీయం

## మళ్లీ ఉగ్ర కాండ!



ఊరు తెలియదు, పేరు తెలియదు... ఎవరో, ఎక్కడివారో అసలే తెలియదు. తమ ప్రాంతం కాదు... భాష కాదు. అలాంటివారిని నిష్కారణంగా, నిర్దయగా కాల్చి చంపడం హేయం, దారుణం. కశ్మీర్‌లోని పహల్గావ్న్ సమీపంలోని బైసారన్ పట్టణంలో పర్యాటకులపై విరుచుకుపడి 28 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులు అక్షరాలా మానవాకార మృగాలు. భయకంపితులు తమకు తాము ధైర్యం తెచ్చుకోవటానికి సాగించే క్రూర చర్యే బీభత్సమని మార్క్సిస్టు సిద్ధాంతవేత్త ఫ్రెడరిక్ ఏంగెల్స్ అంటాడు. వీళ్లు నిజంగా భీరువులు. పొరుగు దేశం చేతుల్లో పావులు. ఈ ఘోరానికి ఎంచుకున్న సమయం, సందర్భం గమనిస్తే ఇది యాదృచ్ఛికంగా, చెదురుమదురుగా జరిగిన దాడి కాదని స్పష్టంగా తెలుస్తుంది. మన దేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబ సమేతంగా పర్యటిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇస్లామిక్ ప్రపంచంలో అత్యంత పలుకుబడి కలిగిన సౌదీ అరేబియా పర్యటనకెళ్లారు. అంతర్జాతీయంగా అందరి దృష్టీ పడాలంటే ఇంతకన్నా మెరుగైన సమయం లేదని వీరిని వెనకుండి నడిపించిన పాకిస్తాన్‌లోని సూత్రధారులు అనుకున్న పర్యవ సానంగానే ఈ దారుణం చోటుచేసుకుంది. దాడికి తెగబడిన ఏడుగురూ సైనిక దుస్తుల్లో ఆ ప్రాంతంలోకి చొరబడ్డారని, వారిలో దాదాపు అయిదుగురు పాకిస్తానీ పౌరులేనని అంటున్నారు. ఈ దాడిని కేంద్రం చాలా తీవ్రంగా తీసుకున్నదని ప్రధాని అర్ధంతరంగా తన సౌదీ పర్యటనను రద్దు చేసుకుని రావడాన్ని గమనిస్తే అర్థమవుతుంది. మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ బుధవారం హుటాహుటిన సమావేశమైంది.

కాల్పుల్లో గాయపడినవారూ, తప్పించుకున్నవారూ చెబుతున్న కథనాలు హృదయ విదారకంగా ఉన్నాయి. పెళ్లయి కేవలం ఆరు రోజులే అయిన జంటను ఆ దుర్మార్గులు లక్ష్యంగా ఎంచుకుని భర్తను కాల్చిచంపటం ఎలాంటి వారికైనా కంటతడి పెట్టిస్తుంది. తమ దురంతాన్ని ప్రధానికి చెప్పుకోవాలని, అందుకే ప్రాణాలతో విడిచిపెడుతున్నా మని నవవధువుతో వారు చెప్పిన తీరు గమనిస్తే ఉన్మాదం ఏ స్థాయిలో ముదిరిందో తెలుస్తుంది.

ఒక ప్రాంతాన్ని బలప్రయోగం ద్వారానైనా సొంతం చేసుకోవాలని, దానిపై సర్వహక్కులూ తమకే ఉన్నాయని ఒక దేశమైనా, ఒక ముఠా అయినా భావించటం ఆశ్చర్యం కలిగిస్తుంది. సాధా రణ పౌరులను లక్ష్యంగా ఎంచుకుని సంహరిస్తే మందీమార్బలంవున్న ప్రభుత్వం లొంగిపోతుంద నుకోవటం పిచ్చితనమని ఈ ఉన్మాదులూ, వీరి వెనకుండి ప్రోత్సహిస్తున్నవారూ గ్రహించలేక పోతున్నారు.

ఈ మధ్యే పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ కశ్మీర్ తమ కంఠనాళమని, దాన్ని మరిచిపోయే లేదా విడనాడే ప్రసక్తేలేదని ప్రకటించారు. కానీ ఈ దుస్సంఘటన జరిగిన వెంటనే దీనితో తమకు సంబంధం లేదంటూ పాత పాటే అందుకున్నారు. తాను పెంచి పోషించిన విష సర్పం తననే కాటేస్తున్న ఉదంతాలున్నా పాక్ మూర?ంగా ప్రవర్తిసోంది.

ఉగ్రవాదుల మతిమాలిన చర్యలకు అక్కడి సమాజం మద్దతు లేదని బుధవారం వెలువడిన పత్రికలు చూస్తేనే తెలుస్తుంది. అక్కడి పత్రికలన్నీ ముష్కరుల దురంతానికి నిరసనగా నల్లటి కాగి తంపై తెల్లటి అక్షరాలతో మొదటి పేజీని నింపాయి. పాలక పక్షానికి నేతృత్వం వహిస్తున్న నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, హురియత్ కాన్ఫరెన్స్‌తోపాటు పౌర సమాజం మొత్తం దాడిని ముక్తకంఠంతో ఖండించింది. పర్యాటకులపై ఈ స్థాయిలో విరుచుకుపడటం 2012 తర్వాత ఇదే మొదటిసారి.

ఆ సంవత్సరం బిజ్‌బెహరా ప్రాంతంలో ఉగ్రవాదులు మహారాష్ట్ర నుంచి వెళ్లిన నలుగురు మహిళా పర్యాటకులను పొట్టన బెట్టుకున్నారు. అంతకుముందు పహల్గామ్‌లో 2000 సంవత్సరంలో తీర్థ యాత్రల కోసం వచ్చిన 32 మంది ప్రాణాలు తీశారు. ఆ తర్వాత ఇదే పెద్ద దాడి. జమ్మూ%-%కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని 2019 ఆగస్టులో కేంద్రం రద్దు చేసిన నాటినుంచీ తీసుకున్న చర్యల వల్ల అక్కడ పరిస్థితులు మెరుగు పడుతున్నాయన్న అభిప్రాయం అందరిలో కలిగింది.

కానీ అదంతా నిజం కాకపోవచ్చని అడపా దడపా జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తూనే ఉన్నాయి. అందుకే భద్రతా దళాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సింది. ఇటీవల జరిగిన దాడుల్లో కూలిపనుల కోసం వెళ్లే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా ఎంచుకున్నారు. కానీ మంగళవారం నాటి ఘటన తీరు గమనిస్తే వారి వ్యూహం మారిందన్న అభిప్రాయం కలుగుతుంది. కశ్మీర్‌లో ఉగ్రవాదం కోరలు పీకామని, ఇక అక్కడేం చేయలేక జమ్మూ ప్రాంతంలో మిలిటెంట్లు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారని ఈమధ్యే జమ్మూ, కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అన్నారు. ఉగ్రవాదం ఎప్పుడు పడగవిప్పి బుసలు కొడుతుందో అంచనా వేయటం సులభం కాదు. కొన్ని మీడియా సంస్థల కథనాల ప్రకారం పర్యాటకులపై దాడి జరిగే అవకాశం వున్నదని నిఘా సంస్థలు హెచ్చరించాయి. అదే నిజమైతే లోటుపాట్లకు కారకులైనవారిపై కఠినంగా చర్య తీసుకో వాల్సిన అవసరం వుంది. అందాల కశ్మీరాన్ని తనివితీరా చూడాలని, స్థానిక రుచులను ఆస్వాదించి అక్కడి సంస్కృతిని ఆకళింపు చేసుకోవాలని దేశం నలుమూలల నుంచీ అనేకమంది నిత్యం అక్కడికెళ్తున్నారు. ఇప్పుడు ఉగ్రదాడిలో మరణించినవారిలో కూడా భిన్న రాష్ట్రాలకు చెందిన వారున్నారు. దాడికి దిగిన ముఠా సభ్యులు ఎటునుంచి వచ్చారో తెలుసుకోవటం, వారిని సజీవంగా పట్టుకుని విషయాలు రాబట్టడం, అంతర్జాతీయంగా పాక్ నిజస్వరూపాన్ని చాటడం అత్యవసరం. దేశం మొత్తం ఏకమై ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాల్సిన తరుణమిది. అందుకే బాధ్యతా యుతంగా మాట్లాడటం అవసరమని రాజకీయ పక్షాలన్నీ గ్రహించాలి.

# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

మొదటిపేజీ తరువాయి

అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి

అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు.

చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి
పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

మొదటిపేజీ తరువాయి

క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు- తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు- సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ- దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## స్కూటీలు..తులం బంగారం ఏమాయె

మొదటిపేజీ తరువాయి

అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కేసీఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు- చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకలు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీ-ఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

## ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

- పహల్గామ్ దాడి హేయమైన చర్య
- అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన
- భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు
- విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం

ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు- మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై-నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు.

కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు-వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.

# భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24 :**
నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. భీంగల్, వేల్పూర్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముందుగా జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

**- ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ముందుకు సాగాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 24 :**
మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని హింస, అనారోగ్యం, నైతిక విలువల పతనం వంటి అనేక దుష్ప్రభావాల వైపు నడిపిస్తోందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో బాగంగా ఈ రోజు పొలస వ్యవసాయ కళాశాలలో జిల్లా పోలీసు శాఖ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని విద్యార్థి దశ నుండే మన ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉండాలని అలాంటి ఆలోచన వల్లే మనం జీవితంలో అనుకున్నా స్థాయిలో రాణించగలుగుతామని అన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని నేటి యువత పైన దేశ అభివృద్ధి ఆధారపడి వుంటుంది అని అన్నారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిస్థాయిలో దూరంగా ఉండాలని వాటికి బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు.అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించారు.
అవగాహనా సమావేశం అనంతరం, డ్రగ్స్, మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్న యువతను జాగృతం చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ను ఎస్పి విద్యార్థులతో కలిసి తిలకించారు.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సైదా నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కార్యక్రమ కో ఆర్డినేటర్, కళాశాల NCC లెఫ్టినెంట్ అధికారి, డీ-అడిక్ట్ ట్రైనర్ పర్లపల్లి రాజు, CCS సి.ఐ శ్రీనివాస్, రూరల్ సి.ఐ కృష్ణారెడ్డి, రూరల్ SI సదాకర్, కళాశాల NSS అధికారి ఎల్లాగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప

# మానసిక వేదనకు గురి కాకూడదు

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**




**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 24 :**
వృత్తిపరంగా అత్యధిక ఒత్తిడి ఎదుర్కొనే రంగాలలో ఒకటి పోలీస్ శాఖ. ప్రజల రక్షణలో 24 గంటలు విధులు నిర్వహించే పోలీసులు, నిత్యం ఒత్తిడులు, ప్రమాదాలు, సామాజిక ఒత్తిడి, కుటుంబాలకు దూరంగా గడపడం వంటి అనేక మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దీని ప్రభావంగా డిప్రెషన్, ఆత్మహత్యా భావనలు వంటి మానసిక సమస్యలు వారికి ఎదురవుతున్నాయి వాటి నివారణ గురించి, వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ గారిచే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ , జిల్లా పోలీస్ అదికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక నిపుణుడు డాక్టర్ అశోక్ కుమార్ గారు పోలీసు అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడుల పై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా, నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలో, మరియు వాటిని పరిష్కరించుకునే మార్గాల, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపు, మరియు కుటుంబ, వ్యక్తిగత జీవితానికి సమతుల్యత, ఫైన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన, పలు సూచనలు అందించారు.ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ .... మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో సమానమైనదే. ముఖ్యంగా పోలీసుల వంటి బాధ్యతాయుతమైన ఉద్యోగాల్లో ఉండే వ్యక్తులు తమ మానసిక స్థితిని అర్థం చేసుకోవడం, అవసరమైన సమయంలో సహాయం తీసుకోవడం అత్యంత అవసరం అన్నారు. సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురికాకూడదుఅని సమస్య గురించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గాని బంధువులకు తెలుపడం వల్ల అట్టి సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది పాత్ర కీలకం అట్టి సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే నా దృష్టి కి తీసుకరవలని ఆయా సమస్యల పరిష్కరనికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ఎలాంటి సమస్యవచ్చిన దానికి పరిస్కరం ఉంటుందని,సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. మీ భద్రత ,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు.ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి సిబ్బందికి మానసిక ఉపశమనం కలిగించేందుకు కట్టుబడి ఉన్నాము అన్నారు.ఈ అవగాహన కార్యక్రమానికి సహకరించి జిల్లా పోలీసులకు విలువేనా సూచనలు చేసిన రాష్ట్ర ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ , సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానసిక ఒత్తిడిని జయించడానికి మరియు ఆత్మహత్యల నివారణ గురించి చేయవలసిన సలహాలు సూచనలను గురించి సూచించే బ్రోచర్ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమం లో అదనపు ఎస్పి భీమ్ రావు ,డిఎస్పి రఘు చంధర్ , రిజర్వ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు, ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కృష్ణారెడ్డి శ్రీనివాస్ శ్రీధర్ రఫీక్ ఖాన్ మరియు ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి

**- అహల్య భాయ్ జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24 :**
దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి, నిర్భందించిన ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మిభాయ్, రాణి రుద్రమ్మ, జిజియా భాయ్ లాంటి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని స్థానిక ప్రగతి నగర్ మున్నూరు కాపు కల్యాణ మండపంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టియుపిఎస్) ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అహల్య భాయ్ హొల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి, నిర్భందించిన ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మిభాయ్, రాణి రుద్రమ్మ, జిజియా భాయ్ లాంటి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. భారతదేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి రాజమాతగా హిందూ దేవాలయాల పునః నిర్మాణానికి, ఆధ్యాత్మిక సేవ రంగాలలో, మహిళలను చైతన్యం చేయడంలో అహల్య దేవి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వందలాది దేవాలయాలు, ధర్మశాలలను నిర్మించి 1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, మరమ్మత్తుకు వారు ఎంతో అత్యంత కృషి చేసారన్నారు. అహల్య దేవి న్యాయ బద్ధమైన పాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించిందన్నారు. తన ఏకైక కుమారుడిని మరణశిక్ష విధించడమే ఆమె న్యాయ పాలనకు నిదర్శనం అన్నారు. అహల్య దేవి పాలనలో పిల్లలు లేని వితంతువుల ఆస్తిని జప్తు చేసే సాంప్రదాయ చట్టాన్ని తొలగించడం, మహిళా రక్షణ దళాలు ఏర్పాటు సహా కొన్ని మైలురాయి నిర్ణయాలు కూడా తీసుకుందన్నారు. నేడు సమాజంలో హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్న దాడులను హిందువులు అంత సంఘటితంగా ప్రతిఘటించాలన్నారు. కాశ్మీర్ పహాల్ గామ్ లో ఉగ్రవాదులు చేసిన మరణకాండ తనను ఎంతగానో కల్చివేసిందన్నారు. దీనికి తప్పకుండ గట్టి సమాధానం చెప్పి తీరుతామని పాకిస్తాన్ ఉగ్రవాధులను హెచ్చరించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కటుంబాలకు అండగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ప్రధానకార్యదర్శి సురేష్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, డిఇఓ అశోక్, ముఖ్య వక్త కల్పన, ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్,రాజ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సంజయ్ సింఘ్వి మృతి పీడిత ప్రజలకు తీరనిలోటు




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24:**
సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్ కోటగల్లీలో కామ్రేడ్ సంజయ్ సింగ్వి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, టీయూసీఐ ఆలిండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వి బుధవారం ముంబైలోని హిందూజా ఆసుపత్రిలో కన్నుమూశారన్నారు. ఆయన ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ ఆఫ్ రివల్యూషనరీ పార్టీస్ ఆర్గనైజేషన్స్ (ఐసీఓఆర్) ఆసియా కో-ఆర్డినేటర్ గా కూడా పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఆయన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు. కామ్రేడ్ సంజయ్ 40 సంవత్సరాలకు పైగా విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమంలో చాలా చురుకుగా పని చేశారన్నారు. కామ్రేడ్ సంజయ్ మరణం పార్టీకి , మన దేశ విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టమన్నారు.కామ్రేడ్ సంజయ్ సింఘ్వి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి పార్టీ శ్రేణులు కృషి చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, నగర కార్యదర్శి ఎం.సుధాకర్ పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, టియుసిఐ జిల్లా నాయకులు కిషన్, సాయన్న, రవి, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పిడి ఎస్ యు ఆధ్వర్యంలో టెర్రరిస్టుల దిష్టిబొమ్మ దహనం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24:**




కాశ్మీర్ లోయలో పర్యాటకులపై టెర్రరిస్టుల కాల్పులను ఖండిస్తూ హైదరాబాద్ విద్యానగర్ చౌరస్తాలో పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో టెర్రరిస్టుల దిష్టిబొమ్మ దహనం చేశారు.మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని,సరిహద్దులో నిఘా పెంచాలని, దాడిలో పాల్గొన్న వారిని కఠినంగా చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే టెర్రరిస్టుల దాడులు జరిగాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం మతాల మధ్య రెచ్చగొట్టే విద్వేషాలను మానుకోవాలన్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాల లో ఉత్తమ ఫలితాలు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24 :**
నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లాలోని మిగతా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల కన్నా అధిక శాతం ఫలితాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ అభినందించారని తెలిపారు. కళాశాలలో మొత్తం మీద రెండవ సంవత్సరంలో 61.37% ఫలితాలు, మొదటి సంవత్సరంలో 49.32% ఫలితాలను సాధించి జిల్లాలో మొదటి స్థానంలో తమ కళాశాల నిలిచిందని ప్రిన్సిపల్ తెలియజేశారు. అలాగే తొమ్మిది వందలకు పైగా మార్కులను అనేక మంది విద్యా ర్థినిలు సాధించాలని తెలియజేశారు. వీరిలో బైపిసి ఇంగ్లీష్ మీడియం లో మలిహా ఆర్ఫిన్, ఇస్ బా నూరి లు 974 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారని, అలాగే ఉర్దూ మీడియం బైపీసీ లో ఆశ్ర 963 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారని అలాగే ఎంపీసీలో 956 మార్కులతో జ్యోతిర్మయి మొదటి స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఒకేషనల్ ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సులో ఎస్.పూజ 974 మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ శ్రీ బుద్ధిరాజు తెలియజేశారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పాటు అన్ని సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయని తెలియజేశారు. కళాశాలలో ఆధునిక



సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రయోగశాలల తో పాటు లైబ్రరీ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో కళాశాల విద్యార్థునిలు అభ్యాసం చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.ఆర్ ఓ మంచినీటి వసతి, పరిశుభ్రతతో కూడిన బాలికలకు ఇబ్బందులు లేని టాయిలెట్ వసతులు ఉన్నాయన్నారు. విశాలమైన తరగతి గదులు మంచి ఫర్నిచర్ ఉన్నాయని, ప్రతి విద్యార్థిని పై ప్రత్యేక శ్రద్ధ వహించి వార, నెలవారి పరీక్షలతో పాటు మూడు నెలలు ఆరు నెలలు సంవత్సర పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ విద్యార్థులకు బోధన చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కళాశాలలో ఎం.పీ.సీ., బై.పి.సి., సి.ఇ.సి., హెచ్. ఈ. పి. తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియం తో పాటు ఒకేషనల్ లో ఆఫీస్ అసిస్టెంట్ షిప్, కంప్యూటర్ సైన్స్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫిమేల్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం లలో ఉన్నాయని తెలియజేశారు. జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులను ప్రిన్సిపల్ అభినందించారు.గత మార్చ్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థినుల సబ్జెక్టులలో ఉత్తీర్ణ సాధించేందుకుగాను సప్లిమెంటరీ పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు వేసవిలో ప్రత్యేక శిక్షణ తరగతులను అన్ని సబ్జెక్టులలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. ప్రతి సబ్జెక్టులో అధ్యాపకులు బోధించేందుకుగాను సిద్ధంగా ఉన్నారని, ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థిని ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులు వెంటనే పరీక్ష ఫీజు చెల్లించేందుకు కళాశాల కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలియజేశారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు ఇంకా తమ మార్కులను పెంచుకునేందుకు ఇంప్రూవ్ మెంట్ పరీక్షలు రాయడానికి కూడా అవకాశం ఉందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మొదటి సంవత్సర విద్యార్థునిలు సద్వినియోగం చేసుకొని మార్కులను పెంచుకోవాలని ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజు తెలియజేశారు.

# పోలీస్ కళ బృందం అవగాహన

**గొల్లపెల్లి (మన వెలుగు) ఏప్రిల్ 24 :**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవపట్నం గ్రామం లో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా గొల్లపెల్లి ఎస్సై చిర్ర సతీష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు



సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన



జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
గురువారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.
భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,



తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.
చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.
భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.
వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు.
భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.
పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి

# పంచాయతీరాజ్ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది

తెలంగాణ సర్పంచుల కు పెండింగ్లో లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు. సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాలను తూట్లు పొడుస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం నర గడుస్తున్నా తమకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు..
బిల్లును అడిగితే అరెస్టు చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. గత ప్రభుత్వంలో మీరు పనులు చేశారని బిల్లులు ఇవ్వకుండా కక్షపూరితంగా పెండింగ్ పపెట్టారని ఆరోపించారు. తాము సర్పంచ్ గా ఉన్నప్పుడు భారతదేశంలో అత్యధికంగా తెలంగాణ లోనే అభివృద్ధి చేశామనే తమకు ఖ్యాతి లభించిందన్నారు. దీనికిగాను అనేక అవార్డులు వచ్చాయని వివరించారు. తమకు రావలసిన బకాయిలు చెల్లించాలని ఆందోళనలు చేసిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. తాము ప్రజా కోసం తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో అనే అభివృద్ధి చేశామని, హరిత విప్లవాన్ని చెప్పటం, పెండింగ్ లో ఉన్న 600 కోట్ల ను వెంటనే చెల్లించాలని. అన్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి,. బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్న ప్రభుత్వం
తమ పెండింగ్ బిల్లులు మాత్రం చెల్లించడం లేదని ఆరోపించారు.చనిపోయిన సర్పంచుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపర్యాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్నిమరింత ఉధృతం చేస్తామని

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్స్ పో - 2025





### - కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24:
కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా "స్మార్ట్ ఐఓటీ – డివైసేస్" హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ రోబోటిక్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో మొదటి, రెండవ, మూడవ మరియు నాలుగవ సంవత్సరాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. సెల్వకుమార్, వైస్ ప్రిన్సిపల్ జి.సాయరెడ్డి ,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి.వేణుగోపాల్ , వివిధ విభాగ అధిపతులు , అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. సెల్వకుమార్ రాజా మాట్లాడుతూ "రోబోటిక్ ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థినులను కొనియాడారు.ఇలాంటి ప్రాజెక్టుల వలన విద్యార్థినుల విషయ పరిజ్ఞానం, పరిశోధనా పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు.

# ఉగ్రవాద శిబిరాల పై సర్జికల్ స్ట్రయిక్ చేయాలి

### - బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 24:**
బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లోని అమర వీరుల స్థూపం దగ్గర కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదుల దాడి లో చనిపోయిన పర్యాటకులకు కొవ్వత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ పర్యాటకులను చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కాశ్మీర్ లో ఉగ్రవాదులను తుదముట్టించాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్తావరాలపై సర్జికల్ స్ట్రయిక్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, జె శ్రీనివాస్, శంకర్, మధు సూధన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై 400 పేజీల రిపోర్ట్.. మే రెండో వారంలో సర్కారుకు నివేదిక.. త్వరలోనే కేసీఆర్ ను విచారించే చాన్స్

**దాదాపు 90% నివేదిక పూర్తి**
**విజిలెన్స్ రిపోర్ట్ స్టడీ చేస్తున్న కమిషన్**
**ఈ నెలాఖరుతో ముగియనున్న కమిషన్ టెన్యూర్**
**మరో మారు కమిషన్ గడువు పెంచనున్న ప్రభుత్వం!**
**ఇంజనీర్ల అఫిడవిట్ల ఆధారంగా ప్రశ్నించే అవకాశం**

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజనీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు అప్పటి మంత్రులు హరీశ్ రావు, ఈటల ను ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది.
అక్రమాలపై విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించనున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది.
ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్‌ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.



# నో ఎలా చెప్పాలో తెలిసేది కాదు!

త్రల ఎంపికలో ఆచితూచి అడుగులేయాల్సిన సమయం వచ్చేసిందని అంటోంది కథానాయిక పూజా హెగ్డే . కొన్నేళ్లుగా తెలుగులో ఈమె సందడి తక్కువైనా.. తమిళంలో మాత్రం వరుస అవకాశాలతో జోరు చూపిస్తోందీ భామ. ఆమె, సూర్య జంటగా నటించిన చిత్రం 'రెట్రో'. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా వచ్చే నెల 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజ.. తన సినీ ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. "త్వరలో రాబోయే 'రెట్రో' సినిమా నన్ను పూర్తి భిన్నంగా చూపిస్తుంది. నా సామర్థ్యాన్ని పరీక్షించింది. యాక్షన్, డ్యాన్స్, భావోద్వేగాల కలయికతో రూపొందిన ఈ చిత్రం కచ్చితంగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందనే నమ్మకంతో ఉన్నా. ఈ సినిమా దర్శకుడు మొదటి రోజు స్క్రిప్ట్ కోసం కలవబోతున్నప్పుడు.. నన్ను మేకప్ లేకుండా రమ్మని చెప్పారు. నాకు మేకప్ లేకుండా సహజంగా కనిపించే సినిమాల్లో పనిచేయడమంటే చాలా ఇష్టం. 'రాధే శ్యామ్'సినిమాలో నా నటనలో భావోద్వేగాల్ని చూసి 'రెట్రో'కు సరిగ్గా సరిపోతానని నన్ను తీసుకున్నారట దర్శకుడు".

### యోధుల కథల్లో నటించాలనుకుంటున్నా

"ఎన్నో విజయవంతమైన చిత్రాలు, వాణిజ్యపరమైన కథలలో భాగమయ్యాను. కానీ ఇప్పటి వరకు బయోపిక్‌లో నటించలేదు. నేను ఇంతక ముందు ఎప్పుడూ చేయని జానర్ ఇది. నాకు ప్రముఖ వ్యక్తుల జీవితాల్లో కంటే.. స్వాతంత్ర్య పోరాట యోధుల కథలలో భాగమవ్వాలని ఉంది. దీంతో పాటు క్రీడా నేపథ్య చిత్రాలలో కూడా నటించాలనుకుంటున్నా. వీటన్నింటితో పాటు మరిన్ని మహిళా ప్రాతినిధ్య కథలు.. స్ఫూర్తిదాయక చిత్రాలను తీసుకురావడానికి దర్శకనిర్మాతలు ప్రయత్నించాలని కోరుకుంటున్నా".

### ఆ పరిస్థితుల నుంచి బయటికొచ్చేశా

"పదేళ్లకు పైగా చిత్రపరిశ్రమలో రాణిస్తున్న నాకు తమిళ పరిశ్రమ మొదటి చిత్రం ఇచ్చింది. తెలుగు సినిమా నన్ను నటిగా తీర్చిదిద్దింది. ఈ క్రమంలోనే హిందీలో వైవిధ్యమైన పాత్రల్ని ఎంచుకొనే అవకాశం వచ్చింది. ఈ ప్రయాణంలో ఎన్నో అనుభవాలు కొత్త పాఠాలు నేర్చుకున్నా. కానీ కెరీర్ ప్రారంభంలో నాకు ఎలా నో చెప్పాలో తెలియదు. కొంచెం అసౌకర్యంగా అనిపించినా సినిమా చేయడానికి అంగీకరించేదాన్ని. నా అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పడానికి భయపడేదాన్ని. ఇప్పుడా పరిస్థితుల నుంచి బయటికొచ్చేశాను. నేను పోషించగల పాత్రల్ని ధైర్యంగా ఎంచుకోగలుగుతున్నా. ఎంచుకున్న పాత్రలతోనే నేనెంటో తెలుసుకుంటున్నా. ఇంకా ఎన్నో తెలియని కథలలో భాగం కావాలనుంది".

### అప్పుడే తృప్తి

"ఈ చిత్రపరిశ్రమలో నేనెంటో నిరూపించుకోవడానికి పోరాటే ఓ యోధురాలిని నేను. ఎంచుకున్న వృత్తిలో రాణించడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను. సినిమాకు ప్రాణాలను కాపాడే శక్తి ఉందనేది నా అభిప్రాయం. ఓ రోజు మీ మనసు బాగాలేకపోవచ్చు. అలాంటి సమయంలో ఓ స్ఫూర్తిదాయకమైన సినిమా చూస్తే.. అది మీ ఆలోచనల్ని పూర్తిగా మార్చవచ్చు. నేను కూడా నా సినిమాల ద్వారా ఒక్క వ్యక్తిని ప్రేరేపించినా.. తృప్తిగా ఉంటుంది".

# రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత




బాహుబలి' మూవీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ రేంజ్.. క్రేజ్ ఎలా పెరిగిపోయిందో చెప్పక్కర్లేదు. కానీ, ఆ తర్వాత వచ్చిన సినిమాలు నిరాశనే మిగిల్చాయి. ఇక 'సలార్' హిట్ తో ఖుషీలో ఉన్న ఆయన ఫ్యాన్స్.. 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ విజయం సాధించడంతో పండగ చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో వరుస ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. 'రాజాసాబ్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ పార్ట్ – 2' ఇలా వరుస పెట్టి చూసుకుంటే అరడజను పైనే సినిమాలు లైన్ లో పెట్టాడు ప్రభాస్. అయితే ఇందులో విడుదలకు సిద్ధంగా ఉన్న మూవీ అంటే 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్నా ఈ మూవీని పూర్తి హార్రర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రేక్షకులో ఈ మూవీ పై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రభాస్ సరసన మాలవిక మోహన, నిధి అగర్వాల్ నటిస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. గతంలో ఏప్రిల్ 10న ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. కానీ, ఈ సినిమా పనుల్లో ఆలస్యం అవుతుండటంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ సినిమా రిలీజ్‌పై దర్శకుడు మారుతి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఓ ఆటోరిక్షాపై రాజాసాబ్‌లోని ప్రభాస్ ఫోటో ఉండటాన్ని ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోకు ఆయన 'అలర్ట్.. వేడి గాలులు మే లో మరింత పెరగనున్నాయి' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దీంతో త్వరలోనే 'రాజా సాబ్' నుంచి ఓ సాలిడ్ అప్డేట్ అయితే రానుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అబీర్ గులాల్ భారత్‌లో నిషేధం



పాకిస్థాన్ నట-డు ఫవాద్ ఖాన్ హీరోగా నటించిన సినిమా 'అబీర్ గులాల్' ను భారత్ నిషేధించింది. వాణీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ పాకిస్థాన్ నటుడి సినిమా కావడంతో.. ఈ మూవీ ప్రకటన వెలువడిన క్షణం నుంచే బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట వ్యతిరేకత మొదలైంది. పహల్గాం ఉగ్రదాడి పరిణామాల నేపథ్యంలో ఈ సినిమాని బ్యాన్ చేస్తున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించినట్టు- జాతీయ మీడియా పేర్కొంది. మే 9న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించిన సంగతి తెలిసిందే.మరోవైపు, యూట్యూబ్లో ఈ సినిమా పాటలను తొలగించారు. ఈ విషయంపై మేకర్స్ స్పందించలేదు. ఉగ్రదాడిపై స్పందించకుండా.. అదే రోజు సోషల్ మీడియా వేదికగా సినిమాని ప్రమోట్ చేశారంటూ వాణీ కపూర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్ నటులను ప్రోత్సహిస్తున్నారంటూ బాలీవుడ్ పైనా కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో ఆర్తి ఎస్. బగ్ది 'అబీర్ గులాల్'ను తెరకెక్కించారు.

# థ్రిల్లర్ మూవీలో గోపీచంద్: హీరోయిన్ ఎవరంటే?



మార్చిలో ఓ చిత్రాన్ని ప్రారంభించిన నటుడు గోపీచంద్‌తాజాగా మరో సినిమాని మొదలుపెట్టారు. ఆయన హీరోగా నూతన దర్శకుడు కుమార్ సాయి తెరకెక్కిస్తున్న ఆ చిత్రం పూజా కార్యక్రమాలతో గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. థ్రిల్లర్ జానర్‌లో రూపొందుతున్న ఆ సినిమాలో మలయాళ నటి మీనాక్షీ దినేశ్ హీరోయిన్. శ్రీ వేంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై నిర్మితమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. గోపీచంద్ హీరోగా మార్చిలో ప్రారంభమైన సినిమాకి సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. భారతీయ చరిత్రలో పలు కీలక ఘట్టాల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు.

# 'ఓఎమ్‌జీ 2' దర్శకుడితో మరోసారి



'ఓఎమ్‌జీ 2'తో మంచి విజయాన్ని అందుకున్నారు బాలీవుడ్ విలక్షణ నటుడు పంకజ్ త్రిపాఠి, దర్శకుడు అమిత్ రాయ్. ఇప్పుడీ హిట్ కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు నటుడు పంకజ్. ఇంకా పేరు పెట్టని ఈ సినిమా చిత్రీకరణ బీహార్‌లో మొదలైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంకజ్ మాట్లాడుతూ.. "అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించిన 'ఓఎమ్‌జీ 2' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. దర్శకుడు అమిత్ రాయ్ తెరకెక్కించిన ఈ సినిమా ఎంతో మంది ప్రేక్షకులకు చేరువయ్యింది. సహజమైన కథలను తెరపైకి తీసుకొచ్చే అమిత్‌తో నా రాబోయే సినిమా కోసం మరోసారి చేతులు కలిపినందుకు సంతోషంగా ఉంది. సామాజిక అంశాలు, భావోద్వేగాల కలయికలో దీన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం బీహార్‌లో జరుగుతున్న చిత్రీకరణలో భాగంగా 35రోజుల పాటు అక్కడే ఈ సినిమాకు కీలకమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నాం. త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడిస్తామ"ని అన్నారు.

# విమర్శకులూ..నా కుటుంబ సభ్యులే: ఎఆర్ రెహ్మాన్



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ గతేడాది తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారం తో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. అయితే తాను విడాకుల ప్రకటించిన అనంతరం తనపై సోషల్ మీడియాలో చాలా విమర్శలు వచ్చాయని రెహమాన్ చెప్పుకోచ్చాడు. కానీ ఈ విమర్శలు తన కుటుంబసభ్యులే చేశారని అనుకుంటానని తెలిపాడు. సెలబ్రిటీల జీవితాల గురించి అందరూ తెలుసు కోవాలనుకుంటారు. వారి జీవితంలో ఏం జరుగుతుందో గమనిస్తారు, విమర్శిస్తారు. విమర్శల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. నేనూ అంతే. నా గురించి తప్పుగా మాట్లాడేవారిని కూడా నా కుటుంబ సభ్యుల్లాగే భావిస్తాను. నేను ఒకరి కుటుంబం గురించి తప్పుగా మాట్లాడితే.. రేపు నా కుటుంబం గురించి ఎవరో తప్పుగా మాట్లాడుతారు. మన ఇండియన్ కల్చర్ ప్రకారం.. ఎవరూ అనవసరమైన విషయాలు మాట్లాడకూడదు, ఎందుకంటే ప్రతి ఒక్కరికీ సోదరి, భార్య, తల్లి ఉంటారు. ఎవరైనా బాధాకరమైన మాటలు అన్నప్పుడు, నేను, 'దేవుడా, వారిని క్షమించి, సన్మార్గంలో నడిపించు' అని రెహమాన్ చెప్పుకోచ్చాడు.

# నేను పక్కా భారత్ మూలాలున్న వ్యక్తినే

## ప్రభాస్ మూవీ హీరోయిన్ ఇమాన్వీ స్పష్టం



కాశ్మీర్‌లోజరిగిన మారణకాండ మీద ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ నటీనటులను మన సినిమాల్లో నటింపజేయకూడదంటూ ఒక డిమాండ్ వినిపిస్తోంది. అందులో ముఖ్యంగా ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా మీద ఆ ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇమాన్వీ పాకిస్తాన్ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమె తండ్రి గతంలో పాకిస్తాన్ మిలిటరీలో పనిచేశారని, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన ఆమె ప్రభాస్ హీరోయిన్‌గా నటిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఘటన మీద ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. జరిగిన దారుణం గురించి స్పందిస్తూ, కాశ్మీర్ ఘటనలో బాధితులైన వారందరికీ ఆమె సంతాపం వ్యక్తం చేసింది. ఇలాంటి వైలెన్స్ ను తాను ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే, తన ఫ్యామిలీ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి స్పందిస్తూ, 'మా కుటుంబం నుంచి ఎవరికీ పాకిస్తాన్ మిలిటరీతో సంబంధం లేదు. ఈ విషయం ఎలా పుట్టుకొచ్చిందో తెలియదు, కానీ ఈ విషయం సహా ఎన్నో విషయాలు నా గురించి తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయి. ఇంకా బాధించే విషయం ఏమిటంటే, బాధ్యత కలిగిన జర్నలిస్టులు, మీడియా అవుట్‌లెట్‌లు కూడా సోషల్ మీడియాని ఫాలో అవుతున్నారు కానీ నిజానిజాలు ఖరారు చేసుకుని స్పందించడం లేదు. నేను ఒక ప్రౌడ్ ఇండియన్-అమెరికన్. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడతాను. మా తల్లిదండ్రులు యూత్‌లో ఉన్నప్పుడే అమెరికాలోని లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాకి షిఫ్ట్ అయ్యారు. వారు అమెరికా పౌరులయ్యారు. అమెరికాలో నా యూనివర్సిటీ- ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్‌గా మారాలని అనుకున్నాను. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నాకు వచ్చిన అవకాశాలకు నేను చాలా కృతజ్ఞురాలిని. ఖచ్చితంగా నేను భారత మూలాలు ఉన్న వ్యక్తిని. దయచేసి ఈ విషయంలో నన్ను బ్యాడ్ చేయకండి అంటూ ఆమె చెప్పుకొచ్చింది.